# పాఠం 7: గర్జన!

### పాఠ్య సారాంశం:

కష్టమైనప్పటికీ దానియేలు దేవునికి తన జీవితములో మొదటి స్థానం ఇచ్చాడు. అందువలన, దేవుడు దానియేలుకు మంచి ఉద్యోగమిచ్చి కష్ట కాలంలో సహాయం చేశాడు. మనము దేవునికి మొదటి స్థానం ఇచ్చినప్పుడు, దీవించబడతాము!

### ముఖ్య అంశము:

నేను దేవునికి మొదటి స్థానం ఇస్తాను.

### పాఠ్య లక్ష్యములు:

* ప్రాథాన్యతలను మరియు దేవునికి మొదటి స్థానమిచ్చుటను గూర్చి పిల్లలు చర్చిస్తారు.
* కొన్ని మార్గములలో దేవునికి మొదటి స్థానం ఎలా ఇవ్వగలరో పిల్లలు తెలియజేస్తారు.

### బైబిలు భాగము:

దానియేలు 6

### ముఖ్య వచనము:

**నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును.**

**సామెతలు3:5-6**

### అవసరమైన వస్తువులు:

* బైబిలు
* సూపర్‌బుక్ ఎపిసోడ్ #107
* ఎండబెట్టిన బియ్యం
* ఎండబెట్టిన చిక్కుడుగింజలు
* పింగ్–పాంగ్ బాల్స్
* ఒక టెన్నిస్ లేక క్రికెట్ బంతి
* ఖాళి, గాజు జగ్గు
* వీటిని వేయుటకు కావలసిన ఒక ట్రే లేక గిన్నె

***గమనిక: చిక్కుడుగింజలు మరియు బియ్యం స్థానంలో మీరు ఇసుక మరియు రాళ్లను తీసుకోవచ్చు.***



## ఆరంభం *(సుమారుగా 5 నిమిషాలు)*

ఈ రోజు మిమ్ము̄ను చూడటం చాలా సంతోషం. ఇక్కడికి మీరు మొదటి సారి వచ్చినట్లయితే, మీకు స్వాగతం. గత పాఠంలో ఇక్కడ ఉన్నవారు, మనము ఏమి నేర్చుకున్నామో చెప్పగలరా?

*పిల్లలు చెప్పు కొన్ని జవాబులను విని ముందుకు కొనసాగండి.*

మంచిది. ఇంతకు ముందు పాఠంలో మనము పది ఆజ్ఞలను గూర్చి నేర్చుకున్నాము. మనము దేవుని మాట విని ఆయన ఆజ్ఞలను పాటించినప్పుడు, శాంతిని స్వాతంత్ర్యమును అనుభవిస్తాము.

తాను చేసిన ప్రతిదానిలో దేవుని మాట వినిన ఒక వ్యక్తి జీవితములో నుండి మనము ప్రాథాన్యతలను గూర్చి నేర్చుకోబోతున్నాము. అతని పేరు దానియేలు. ప్రాథాన్యత అంటే మన జీవితములో ముఖ్యమైన దృష్టిని పెట్టవలసిన ఒక ప్రాముఖ్యమైన విషయము.

మీ జీవితములో మీకు ఎలాంటి ప్రాథాన్యతలు ఉన్నాయి? *(కొన్ని జవాబులు విని స్పందించండి.)*

దేవునికి తన జీవితములో అతి ప్రాముఖ్యమైన స్థానమిచ్చిన వారిలో ఒక గొప్ప ఉదాహరణ దానియేలు. అతని కథ ఒక ఆశ్చర్యకరమైన అద్భుతము.

అయితే కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును నేర్చుకుందాము.

## ముఖ్య అంశము

కదలికలతో ముఖ్య అంశమును పరీక్షించుచుండగా నన్ను వెంబడించండి:

**నేను** (మీ చేతులను ఛాతి మీద పెట్టుకోండి.)
**దేవునికి** (మీ చేతులను ఆకాశం వైపుకు ఎత్తండి.)
**మొదటి స్థానం ఇస్తాను.** (మొదటి అని చూపుటకు మీ చూపుడు వేలును పైకి లేపండి.)

*ముఖ్య అంశమును రెండుసార్లు పునరావృత్తం చేయండి. తరువాత ముందుకు సాగండి.*

ఈ రోజు, మన సూపర్‌బుక్ ఎపిసోడ్ లో, క్రిస్, జాయ్, మరియు గిజ్మోలు దానియేలు అనే వ్యక్తిని కలవబోతున్నారు. దానియేలును రాజు చాలా ఇష్టపడేవాడు, కాని అతని జీవితము అపాయములో పడినప్పుడు కూడా అతడు దేవునికి మొదటి స్థానం ఇచ్చాడు. దానియేలు జీవితములో అంతా మంచే జరుగుతుంది అని నేను అనను గాని, అతడు మనము అనుసరించుటకు ఒక గొప్ప ఉదాహరణగా ఉన్నాడు.

ఈ ఎపిసోడ్ కొరకు, దానియేలు దేవునికి మొదటి స్థానం ఎలా ఇస్తున్నాడో జాగ్రత్తగా చూడండి.

## సూపర్‌బుక్ ఎపిసోడ్ #107ను చూపించండి *(సుమారుగా 30 నిమిషాలు)*

## చర్చ & ముఖ్యవచనము *(సుమారుగా30 నిమిషాలు)*

దానియేలు దేవునికి నమ్మకముగా ఉండేవాడు. అతడు మరణములో కూడా దేవునికి మొదటిస్థానం ఇచ్చాడు. తనను దేవుడు సింహములనుండి కాపాడతాడని దానియేలుకు తెలియదు. అయితే దానియేలుకు మాత్రం, ఏదిఏమైనా దేవునికి మొదటిస్థానం ఇవ్వటం అనేది ఎంతో ప్రాముఖ్యమైన విషయముగా ఉండేది.

నేను మిమ్ములను ఒక ప్రశ్న అడుగుతాను, దాని జవాబును మీ స్నేహితునితో చర్చించండి.

**ప్రశ్న#1:** దేవునికి మొదటిస్థానం ఇస్తున్నట్లు దానియేలు ఎలా చూపించాడు?
**సాధ్యమైన జవాబులు:** అతడు రోజుకు మూడుసార్లు ప్రార్థన చేసేవాడు. అతడు కేవలం దేవుని ఆరాధిస్తాడని రాజుకు చెప్పాడు.
కొన్ని జవాబులు వినండి.

మంచిది! ఇప్పుడు మరొక ప్రశ్న అడుగుతాను. మీ ప్రక్కన ఉన్నవారితో దీనిని గూర్చి కొద్ది సేపు చర్చించండి.

**ప్రశ్న #2:** దేవుడు దానియేలును ఎలా దీవించాడు?
**సాధ్యమైన జవాబులు:** దేవుడు దానియేలుకు తాను చేయు పనిలో జయమునిచ్చాడు. దేవుడు అతనిని సింహముల నుండి రక్షించాడు. దానియేలు సేవించు సజీవుడైన, సత్య దేవుని మాత్రమే అందరు ఆరాధించాలనే ఒక శాసనమును జారి చేయునట్లు రాజు మీద ప్రభావము చూపుటకు దేవుడు దానియేలును వాడుకున్నాడు.

మీ సంభాషణలను మీలో ఎవరైనా పంచుకోవాలనుకుంటున్నారా? *(కొన్ని జవాబులను విని వాటికి స్పందించండి.)* కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును మరొకసారి చూద్దాము.
*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*

కాబట్టి దానియేలు వలె మనము దేవునికి మొదటి స్థానం ఎందుకు ఇవ్వాలి? *(కొన్ని జవాబులను విని స్పందించండి.)* దేవునికి మొదటి స్థానము ఇవ్వాలనుటను గూర్చి బైబిలు ఏమి చెబుతుందో వినండి.

దీనిని మీరు బైబిలులోని పాత నిబంధన పుస్తకమైన సామెతల గ్రంథము, 3వ అధ్యాయము 5–6 వచనాలలో చదువవచ్చు:

దేవుడు బలవంతుడు మరియు మనము ఊహించు వాటి కంటే గొప్ప కార్యములను చేయగలడు! మనము దేవుని మాట విని ఆయనను అనుసరించినప్పుడు, మోషే జీవితములో కార్యము చేసినట్లే ఆయన మన ద్వారా కార్యము చేస్తాడు. దీనిని మీరు బైబిలులోని క్రొత్త నిబంధన పుస్తకమైన ఎఫెసీ పత్రిక 3వ అధ్యాయము, 20వ వచనములో చదవవచ్చు:
*(మీ బైబిలును తెరచి ముఖ్య వచనమును పంచుటకు సిద్ధపడండి.)*

**నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును. సామెతలు3:5-6**

*ముఖ్య వచనమును పిల్లలు కొన్నిసార్లు వల్లించిన తరువాత ముందుకు కొనసాగండి.*

## అభ్యాసిక పాఠము & ముగింపు *(సుమారుగా 15 నిమిషాలు)*

దేవుడు మనకు మేలు కలిగించు పనులు చేస్తాడని నమ్మాలని ఈ వచనము యొక్క అర్థము. మనకు నచ్చినట్లు దేవుడు అన్ని పనులు చేస్తాడని ఈ వచనము యొక్క అర్థము కాదు. మనకు ఏమి కావాలో మన కంటే ఎక్కువ దేవునికి తెలుసు.

చాలాసార్లు మనము దేవుని కంటే ఎక్కువ ప్రాముఖ్యతను కొన్ని విషయాలకు ఇస్తాము. మనము దేవుని కంటే ఎక్కువగా ఇతర విషయాలకు ప్రాధాన్యతనిచ్చినప్పుడు, ఆయనకు మనలో స్థానముండదు. దీని అర్థము ఏమిటో మీకు చూపిస్తాను.

*గమనిక: పిల్లల కొరకు ఈ అభ్యాసమును చేయుటకు ముందు, ఒకసారి దీనిని మీరు చేసి చూడండి. మీరు సరైన మిశ్రమాల కలయికను కలిగియుండునట్లు చూసుకోండి.*

*ఖాళీ జగ్గును తీసుకోండి. పిల్లలకు కనబడు విధముగా దానిని పైకి ఎత్తి చూపండి.*

ఈ జగ్గు మనలో ప్రతి ఒక్కరి జీవితమును సూచిస్తుంది అని అనుకుందాం. మన జీవితాలలో, ఆటలు ఆడటం లేక స్నేహితులతో సమయం గడపటం వంటి మనకు నచ్చిన విషయములు ఉంటాయి. మనకు నచ్చిన కొన్ని విషయముల పేర్లు ఎవరు చెప్పగలరు?

*పిల్లలు సలహాలు ఇస్తుండగా, జగ్గును ఎండబెట్టిన బియ్యంతో నింపండి.*

మంచిది. మరింత ముఖ్యమైన విషయములు కూడా మన జీవితములో ఉంటాయి, స్కూల్ వంటివి. మరింత ముఖ్యమైన విషయములను కొన్నింటిని మీరు చెప్పగలరా?

*పిల్లలు సలహాలు ఇస్తుండగా, జగ్గును ఎండబెట్టిన చిక్కుడు గింజలతో నింపండి.*

మనము చేయవలసిన ఎంతో ప్రాముఖ్యమైన విషయాలు కూడా ఉన్నాయి, కుటుంబాలకు సహాయము చేయుట వంటివి. మనము చేయవలసిన ఎంతో ప్రాముఖ్యమైన విషయములను ఎవరు చెప్పగలరు?

*పిల్లలు సలహాలు ఇస్తుండగా, జగ్గును పింగ్–పాంగ్ బాల్స్ తో నింపండి. ఇప్పటికి జగ్గు నిండిపోయియుంటుంది.*

మన జీవితాలు ఎంత నిండుగా ఉన్నాయో చూడండి. ఇదంతా అయ్యిన తరువాత, "నేను దేవునికి స్థానమిస్తాను" అని చెబితే ఎలా ఉంటుంది? అప్పుడు ఏమి జరుగుతుంది?

*క్రికెట్ లేక టెన్నిస్ బంతిని జగ్గులో వెయ్యండి. అది దానిలో పట్టదు.*

దేవునికి ఇక స్థానము లేదుగదా, ఉందా? కాని, దేవునిని గూర్చిన ఒక అద్భుతమైన విషయము వినండి.

*జగ్గులోని వస్తువులను ట్రేలో వెయ్యండి; తరువాత క్రికెట్ లేక టెన్నిస్ బంతిని మొదట వెయ్యండి.*

మన జీవితాలలో దేవునికి మొదటి స్థానం ఇచ్చినప్పుడు, ఆయనను అత్యంత ప్రాముఖ్యమైన వానిగా చేసినప్పుడు...

*పింగ్–పాంగ్ బాల్స్, తరువాత ఎండబెట్టిన చిక్కుడుగింజలు, తరువాత ఎండబెట్టిన బియ్యం వెయ్యండి. ఇప్పుడు అన్ని పడతాయి.*

అన్నిదారిలో పడిపోతాయి. దేవునికి మొదటి స్థానం ఇవ్వగల కొన్ని మార్గములను మీలో ఎవరు చెప్పగలరు? (సాధ్యమైన జవాబులు: ప్రార్థించుట, బైబిలు చదువుట, చర్చికి వెళ్లుట, ఇతరులను ప్రేమించుట, మరియు దేవుని గూర్చి ఆలోచన చేయుట.)

*జగ్గును క్రింద పెట్టండి.*

దేవునికి మొదటి స్థానం ఇవ్వడం అంటే మనము అనుకున్న విధముగా అన్ని జరుగుతాయని అర్థము కాదు. వారికి నచ్చిన విధముగా దేవుడు కార్యములు చేయకపోయినా ఆయనను నమ్మిన ప్రజల ఉదాహరణలు బైబిలులో చాలా ఉన్నాయి. సింహముల బోనులో ఒక రాత్రి గడుపుటకు దానియేలు ఇష్టపడకపోయినా, దేవునికి మొదటి స్థానం ఇచ్చుట నుండి అది అతనిని ఆపలేదు. దేవునికి మొదటి స్థానం ఇచ్చినప్పుడు, మనము దేవునితో, "ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ నా జీవితముతో నిన్ను నమ్ముచున్నాను" అని దేవునికి చెబుతాము. నేడు మరియు నిత్యత్వము కొరకు మన జీవితమును దేవుని చేతిలో పెట్టి ఆయనను నమ్ముచున్నాము.

దానియేలును గూర్చి నేను ఇంతకుముందు చెప్పిన విషయమును గుర్తుంచుకోండి. సింహాల బోనులో వేయబడి అతని జీవితమే అపాయములో పడినప్పుడు దానియేలు దేవుని నమ్మాడు, ఆయనకు మొదటి స్థానం ఇచ్చాడు. ఆయనను ప్రేమించువారికి సమస్తము సమకూడి మేలు కలిగించుటకు జరుగుచున్నాయని, మరియు ఆయన మంచితనము మన కొరకు ఉత్తమమైనదని దేవుడు వాగ్దానం చేశాడు.

ప్రార్థన చేద్దాము. ప్రార్థన అంటే దేవునితో మాట్లాడుట. కొన్ని నిమిషాలు మౌనముగా ప్రార్థన చెయ్యండి; తరువాత అందరి కొరకు నేను ప్రార్థిస్తాను. మీ అనుదిన జీవితములో దేవునికి మొదటి స్థానం ఇచ్చునట్లు సహాయం చేయమని దేవుని అడగండి.

*పిల్లలను కొద్ది సేపు మౌనంగా ప్రార్థన చేయనియ్యండి; తరువాత పిల్లల కొరకు ప్రార్థించండి.*

దేవా, మా జీవితములో మొదటి స్థానం కలిగియుండుటకు నీవు యోగ్యుడవు. మాకు ఉత్తమమైనది ఏదో నీకు మాత్రమే తెలుసు. ప్రతి రోజు నీకు మొదటి స్థానమిచ్చునట్లు మాకు జ్ఞాపకం చేయుము. కలిగించు. ప్రార్థించుటకు, బైబిలు చదువుటకు, మరియు నిన్ను ఆరాధించుటకు మాకు సహాయం చేయుము. ఆమెన్.

ఈ రోజుకు మన వద్ద ఉన్న సమయము ఇంతే. మాతో సమయము గడిపినందుకు ధన్యవాదాలు. మనము వెళ్లుటకు ముందు, ముఖ్య అంశమును మరొకసారి చెబుదాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*

*పిల్లలను ఇంటికి పంపివేయండి.*

ముగింపు